

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 281 | పేజీలు 11 | వెల 4/- | ఆదివారం 28 సెప్టెంబర్ 2025


# హామీలిచ్చాం.. అమలు చేశాం

- టీంగా పని చేద్దాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం
- కూటమి కృషి.. ప్రజల శ్రేయస్సుకు ప్రగతిపథం!
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సంక్షేమం-అభివృద్ధి
- పీ4: సమాజ మార్పుకు మార్గదర్శక వేదిక
- అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవలో
- ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఒక్కొక్కరికీ రూ.15 వేలు
- పెద్దల ముఖంలో చిరునవ్వుకు మా హస్తం!
- స్త్రీ శక్తి పథకం.. మహిళలకు సవారీ సౌలభ్యం
- తల్లికి వందనం.. మాతృభక్తికి మారుపేరు
- లక్ష్యంగా లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలు
- రైతుకు ప్రభుత్వం అండగా.. అన్నదాత సుఖీభవ
- ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తా
- అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై సీఎం చంద్రబాబు స్పష్టం

అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన అనే మూడు స్థంభాలపై నిర్మాణమవుతోన్న నూతన ఆంధ్రప్రదేశ్‌కు, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దిశానిర్దేశం చేస్తోంది. ఆటో డ్రైవర్ల భద్రత నుంచి, రైతు సంక్షేమం వరకూ, మహిళల గౌరవం నుంచి యువత ఉపాధి వరకుప్రతి వర్గాన్ని అక్కున చేర్చే విధానంతో ప్రజల మన్నన పొందుతోంది. ప్రజలపై బాధ్యతగా, హామీలపై కట్టుబాటుగా, భవిష్యత్తుపై స్పష్టతగా ముందుకు సాగుతోంది. “ఇది మాటల ప్రభుత్వం కాదు.. పని మాట్లాడే ప్రభుత్వం!” అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా ప్రకటించారు.





## స్వదేశీ నెట్‌వర్క్‌తో భారతీయ టెక్నాలజీకి శక్తి

- మోదీ నాయకత్వంలో దేశం సాంకేతిక అభివృద్ధి
- డిజిటల్ పేమెంట్స్ గ్లోబల్ విజయం
- స్మార్ట్ ఫోన్లతో ఆర్థిక ప్రగతి
- ఏపీలో డిజిటల్ సేవల విస్తరణ
- భవిష్యత్తు టెక్నాలజీలు: ఏఐ, 6జీ, క్వాంటం
- మారుమూల గ్రామాలకు 4జీ కనెక్టివిటీ
- బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

## పర్యాటకానికి ఏపీ స్వర్గధామం



- ప్రస్తుతం ఉన్నది ఒక్క ఇజమే... అది టూరిజమే!
- పర్యాటక పెట్టుబడుల పట్ల భారీ స్పందన
- పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా.. ఉపాధికి నూతన మార్గం

- హోమ్ స్టేలు.. ప్రతి ఇంటినే ఆదాయ కేంద్రంగా మార్చే టూరిజం మోడల్
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సృష్టించే స్మార్ట్ స్ట్రాటజీ
- కుంభమేళా తరహాలో ఆధ్యాత్మిక పర్యాటక ఉత్సవాల ప్రణాళిక
- అరకు కాఫీ నుంచి దేవాలయాల దాకా.. బ్రాండ్ ఏపీ టూరిజం
- స్థానిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నాలు రిషికొండ ఖర్చుతో పాటు ఉద్యోగాలు కోల్పోయిన గమ్యం
- టూరిజంలో 20% వృద్ధిరేటు లక్ష్యంగా కూటమి దూసుకెళ్తోంది
- స్వర్ణాంధ్ర 2047లో పర్యాటక రంగం కీలక పాత్ర పోషించనుంది
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవంలో సీఎం చంద్రబాబు

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సిద్ధం: మంత్రి లోకేష్

విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు, రాజధాని అమరావతిలో భారత అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్థాపన కోసం అన్ని కార్యాచరణ పూర్తయ్యాయని. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉద్భవించిన ఈ యూనివర్సిటీ, న్యాయవిద్య, పరిశోధన రంగంలో ఆధునిక మోడల్‌గా నిలవనుందని పేర్కొన్నారు. యూనివర్సిటీతో



పాటు ఆర్బిట్రేషన్, మీడియేషన్, జ్యుడీషియల్ ట్రైనింగ్ సెంటర్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం 55 ఎకరాలు కేటాయించింది.

అలాగే, ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులు ప్రవేశపెట్టబడినట్లు, విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య అందించేందుకు, విదేశీ యూనివర్సిటీలతో సహకారానికి అనుకూలంగా చట్టస్వీకారం జరుగుతోందని మంత్రి చెప్పారు.

# హామీలిచ్చాం.. అమలు చేశాం

- టీంగా పని చేద్దాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం
- కూటమి కృషి.. ప్రజల శ్రేయస్సుకు ప్రగతిపథం!
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సంక్షేమం-అభివృద్ధి
- పీ4: సమాజ మార్పుకు మార్గదర్శక వేదిక
- అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవలో
- ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఒక్కొక్కరికీ రూ.15 వేలు
- పెద్దల ముఖంలో చిరునవ్వుకు మా హస్తం!
- స్త్రీ శక్తి పథకం.. మహిళలకు సవారీ సౌలభ్యం
- తల్లికి వందనం.. మాతృభక్తికి మారుపేరు
- లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలు లక్ష్యం
- రైతుకు ప్రభుత్వం అండగా.. అన్నదాత సుఖీభవ
- ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తా
- అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై సీఎం చంద్రబాబు స్పష్టం



**అమరావతి, సెప్టెంబర్ 27(ఎల్లో సింగం):** "డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది కాబట్టే 15 నెలల కాలంలో ఇన్ని కార్యక్రమాలను చేయగలిగాం. ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది. ఇదో టీం.. ఈ టీంలో ఏ ఒక్కరు తప్పు చేసినా.. విఘాతం కలిగించేలా వ్యవహరించినా.. రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతుంది. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అడ్డంకి కలుగుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై చర్చ జరిగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించనున్నట్టు సభలో సీఎం ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా పని చేయాలని ప్రజా ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.." టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయి. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తామని చెప్పాం. నాడు చెప్పాం.. నేడు చేసి చూపుతున్నాం. కలిసి ఉన్నాం కాబట్టే... ఇవన్నీ చేయగలుగుతున్నాం. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఈ పథకం కింద సొంత వాహనం కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేల చొప్పున అందిస్తాం. ఈ పథకానికి అర్హులుగా 2,90,234 మంది డ్రైవర్లు ఉన్నారు. ఏదైనా కారణాలతో లబ్దిదారుల జాబితాలో అర్హులైన వారి పేరు లేకపోతే... వారి సమస్యలను పరిష్కరించి వారినీ లబ్దిదారుల జాబితాలో చేరుస్తాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో స్కీంను వర్తింప చేస్తాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి యేటా రూ.435 కోట్ల ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం రూ.12 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందించేందుకు నిర్ణయించింది." అని సీఎం చెప్పారు.

## ఆలోచించి పేదల సేవలో పేరు పెట్టాం

"ప్రతినెలా ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఎంతో ఆలోచించి పేదల సేవలో అని పేరు పెట్టాం. ప్రతి నెలా ఫించన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతృప్తినిస్తోంది. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ఫించన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫించన్లను మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫించన్లను ఇవ్వకుండా వృద్దులను ఇబ్బంది పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సచివాలయాల ఉద్యోగులు పోటీ పడి తొలిరోజునే 97 శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేస్తున్నారు. నెలకు రూ.2745 కోట్లను ఫించన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫించన్లను పంపిణీ చేస్తున్నాం. ఫించన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫించన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్దిదారుల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నాం. ఏడాదికి రూ.32,143 కోట్లు పెన్షన్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు, కేరళ రూ.7295 కోట్లు పెన్షన్లు కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం ఏపీ ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి." అని సీఎం వివరించారు.

## స్త్రీ శక్తి పథకం సంతృప్తినిచ్చింది

"స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీంకు ఏడాదికి రూ.2963 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది స్త్రీ శక్తి పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.స్త్రీ శక్తి పథకం అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది." అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

## తల్లికి వందనం అందని వారుంటే దరఖాస్తు చేసుకోవచ్చు

"తల్లికి వందనం పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేశాం. ఈ పథకానికి రూ. 10,090.74 కోట్లను ఖర్చు పెట్టాం. ఎంత మంది పిల్లలు ఉంటే.. అంత మంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేశాం. ఇప్పటికీ తల్లికి వందనం పథకం ఎరికైనా అందకుంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 2,79,720 మందికి రూ.363.64 కోట్లు అందచేస్తున్నాం. మొత్తంగా తల్లికి వందనం లబ్దిదారులు 66,57,508 మంది విద్యార్థులు ఉన్నారు. దీపం-2.0 పథకం అమలు చేశాం. నా తల్లి వంటింట్లో పడే కష్టాలను చూసి... మరే మహిళా ఆ కష్టాలు పడకూడదని ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం పెట్టాం. ఇప్పుడు దీపం-2.0 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.66 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు అందచేశాం.. దీని నిమిత్తం రూ.1718 కోట్లను ప్రభుత్వం భరిస్తోంది." అని చంద్రబాబు అన్నారు.

## లక్ష్యం లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు

"డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను బలోపేతం చేశాం. డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున డబ్బులను పొదుపు చేస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని తిరిగి పూర్తి స్థాయిలో చెల్లించేస్తున్నారు. డ్వాక్రా మహిళల్లో కేవలం 1శాతం మాత్రమే ఎన్పీఏలుగా ఉన్నారంటే మహిళా శక్తి ఏంటో అర్థం చేసుకోండి. చాలా పరిశ్రమలు, చాలా మంది అప్పులు తీసుకుని ఎన్పీఏలుగా మారుతున్నారు. కానీ డ్వాక్రా సంఘాలు మాత్రం తీసుకున్న అప్పులను నిఖార్సుగా తిరిగి చెల్లిస్తున్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే 1000 మంది మహిళలను గుర్తించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి." అని సీఎం సూచించారు.

## రైతు కుటుంబం నుంచి వచ్చా...రైతులను ఆదుకుంటున్నా

"అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుకు సాయం అందిస్తున్నాం. రైతు కుటుంబం నుంచి వచ్చాను.. రైతును ఆదుకునే బాధ్యతను తీసుకున్నందుకు సంతోషంగా ఉంది. రైతుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద రూ.7500 ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.14వేలు ఇస్తోంది. మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ పథకాన్ని పీఎం కిసాన్ పథకంతో జోడించి ఇస్తున్నాం. ఇప్పటి వరకు మొత్తంగా 46.86 మంది రైతులకు రూ. 3174 కోట్లను అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అందజేశాం. ఇదే కాకుండా.. రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇన్పుట్ సబ్సిడీ, స్పెషల్ ప్యాకేజీలు ఇస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వానికంటే మెరుగైన ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. 1.34 లక్షల మంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌ను సబ్సీడిపై అందిస్తున్నాం. గత ప్రభుత్వం మార్కెట్ ఇన్వెన్షన్ ఫండ్ పేరుతో మోసం చేసింది. హెచ్డీ బర్లీ పొగాకు, మామిడి, కోకో, టమాట, కాఫీ తోటలు, మిరప, ఉల్లి వంటి పంటలను కొనుగోలు చేశాం. ఉల్లి రైతులను ఆదుకునేందుకు నష్టపోయిన పంటకు హెక్టారుకు రూ. 50 వేలు చొప్పున ఇస్తున్నాం. ఇందు కోసం రూ. 100 కోట్లు భరిస్తున్నాం. ధాన్యం కొనుగోళ్ల నిమిత్తం రూ. 12,858 కోట్లు ఖర్చు పెట్టాం. ఆక్వా రైతులకు రూ. 991 కోట్లు భరించి రూ.1.50 లకే విద్యుత్ ఇస్తున్నాం." అని ముఖ్యమంత్రి తెలిపారు.

## ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యం

"రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు 4,71,574 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాం. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ద్వారా పరిశ్రమలకు మ్యాన్ పవర్ అందించేలా చూస్తాం. ఉద్యోగాల కల్పన ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు పెట్టాం. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు పెడితే.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని మరింత అభివృద్ధి చేసింది. కానీ ఏపీలో దౌర్భాగ్యం.. అన్న క్యాంటీన్లను రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించాం. ఇప్పుడు 204 అన్న క్యాంటీన్లు ఉన్నాయి.. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నాం. ఇప్పటి వరకు అన్న క్యాంటీన్ల ద్వారా 5.72 కోట్ల భోజనాలు పెట్టాం.. రూ.104 కోట్ల మేర సబ్సిడీని అందించాం. ప్రతి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేపడతాం. రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం. దీని కోసం రూ. 14,070 కోట్లు ఖర్చు పెడుతున్నాం. రేషన్ మాఫియాను అరికడుతున్నాం.. రేషన్ డిపోలను పునః ప్రారంభించాం." అని చంద్రబాబు అన్నారు.

## ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆరోగ్య బీమా

"దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా యూనివర్శల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే విధానానికి శ్రీకారం చుట్టాం. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించాం. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నాం. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశాం. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నాం. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తాం." అని సీఎం స్పష్టం చేశారు.

## వచ్చే ఏడాది జూన్‌కు 6.15 లక్షల ఇళ్లు అందుబాటులోకి

"అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇప్పటి వరకు 3 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. వచ్చే ఏడాది జూన్ నాటికి 6.15 లక్షల ఇళ్లను అందుబాటులోకి తెస్తాం. 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఇవే కాకుండా.. మేనిఫెస్టో హామీలను చాలా వరకు అమలు చేశాం. చెత్తపన్నును రద్దు చేశాం.. రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం.. విశాఖకు పెద్ద ఎత్తున కంపెనీలు తెచ్చాం. అంగన్వాడీలకు గ్రాట్యుటీ పెంచాం."అని ముఖ్యమంత్రి తెలిపారు.

## దేవుళ్లు విగ్రహాలే కదా అని హేళన చేశారు

"గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని చాలా దేవాలయాల్లో అపవిత్ర కార్యక్రమాలకు పాల్పడ్డారు. రామతీర్థంలో రాముని తలను తీసేశారు. అంతర్వేదిలో రథాన్ని తగులపెట్టారు. దుర్గమ్మ గుళ్లో వెండి సింహాలను దొంగిలించారు. ఇదేంటని ప్రశ్నిస్తే... విగ్రహాలే కదా వేరే విగ్రహాలు పెట్టుకోండని ఎద్దేవా చేసినట్టు మాట్లాడారు. టీటీడీలో కూడా చాలా అపచారాలు చేశారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నాం. ఉచిత ఇసుక పాలసీలో ఇప్పటికీ కొన్ని అంశాలు నా దృష్టికి వస్తున్నాయి. ఉచిత ఇసుకలు అక్రమాలు చోటు చేసుకోకుండా స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలే చూసుకోవాలి. గత ప్రభుత్వం ఇసుకలో పెద్ద స్కాం జరిగింది. దేశంలో బెస్ట్ ఎక్సైజ్ పాలసీని తెచ్చాం. వ్యవసాయానికి ఉచితంగా తొమ్మిది గంటల విద్యుత్ అందిస్తున్నాం. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఇంకా పెండింగులో ఉన్న ఉద్యోగుల సమస్యలను త్వరలో తీరుస్తాం. చెప్పిన మాటకు కట్టుబడి అన్నీ చేస్తున్నాం. పీ4లో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చాం. మొత్తంగా 99,822 మంది మార్గదర్శులు 9,68,513 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి పీ4 వేదిక. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన దిశగా అందరూ పని చేయాలి.' అని సీఎం కోరారు.

## ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తా

"ఇప్పటి వరకు 14 సార్లు తిరుమల వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించాను. ఎవ్వరికీ దక్కని అదృష్టం నాకు దక్కింది. పెద్ద ఎత్తున క్లైమోర్ మైన్లు పెట్టి నన్ను హతమార్చాలని చూశారు. వేంకటేశ్వర స్వామి ప్రాణభిక్ష పెట్టాడు. ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తా. పేదల కోసమే అనునిత్యం ఆలోచన చేస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడం... తెలుగు జాతిని నెంబర్-1 రాష్ట్రంగా చేయడానికి నేను పని చేస్తున్నాను... అలాగే అందరూ పని చేయాలి. అని ముఖ్యమంత్రి చంద్రబాబు

# పర్యాటకానికి ఏపీ స్వర్గధామం

- ప్రస్తుతం ఉన్నది ఒక్క ఇజమే... అది టూరిజమే!
- పర్యాటక పెట్టుబడుల పట్ల భారీ స్పందన
- పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా.. ఉపాధికి నూతన మార్గం
- హెూమ్ స్టేలు.. ప్రతి ఇంటినే ఆదాయ కేంద్రంగా మార్చే టూరిజం మోడల్
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సృష్టించే స్మార్ట్ స్ట్రాటజీ
- కుంభమేళా తరహాలో ఆధ్యాత్మిక పర్యాటక ఉత్సవాల ప్రణాళిక
- అరకు కాఫీ నుంచి దేవాలయాల దాకా.. బ్రాండ్ ఏపీ టూరిజం
- స్థానిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నాలు
- రిషికొండ ఖర్చుతో పాటు ఉద్యోగాలు కోల్పోయిన గమ్యం
- టూరిజంలో 20% వృద్ధిరేటు లక్ష్యంగా కూటమి దూసుకెళ్తోంది
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబర్ 27(ఎల్లో సింగం):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చే శక్తి పర్యాటక రంగానికి ఉందని, టూరిజం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా ఇచ్చామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో పాటు, టూరిస్టులను ఆకర్షించేందు కు మెరుగైన పాలసీ తెచ్చి.. ప్రత్యేక ప్యాకేజీలు, రాయితీలు ఇస్తున్నామని తెలిపారు. ప్రపంచంలో ఎక్కువ మంది పర్యాటకులు మన దేశం వారేనని, మన దేశంలో ఉన్నన్ని పర్యాటక కేంద్రాలు ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. పర్యాటకులను ఆకర్షించగలిగితే భారీగా ఆదాయం వస్తుందని సీఎం తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. టూరిజం పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ విడుదల చేశారు. ఏపీ టూరిజం హెూం స్టే పోర్టల్ ను ప్రారంభించారు. బాపట్లలోని గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్ గా ప్రారంభించారు. హెూం స్టే ప్రాజెక్టులకు సంబధించి పలు జిల్లాల్లోని గిరిజనులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు.

### ఒకప్పుడు దేవాలయాలకు వెళ్లడమే పర్యాటకం

తమ చిన్నతంలో గుడికి వెళ్లి రావడమే పర్యాటకమని, అదే గొప్ప అనుభూతినిచ్చేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు ఎన్నో మార్పులు వచ్చాయని... పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను టూరిజం శాసిస్తోందన్నారు. మకావ్, మాల్దీవులు, హాంగ్‌కాంగ్ వంటి దేశాలు ప్రపంచ టూరిస్టులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. ఆ దేశాల్లో GDPలో అత్యధిక షేర్ పర్యాటక రంగానిదేనని వివరించారు. అమెరికా జీడీపీలో పర్యాటక రంగం వాటా 2.36 ట్రిలియన్ డాలర్లు ఉంటే... మన దేశ జీడీపీలో కేవలం 231 బిలియన్ డాలర్లు మాత్రమేనని తెలిపారు. నేటి టెక్నాలజీ యుగంలో ఉద్యోగాలు తగ్గిపోతాయని కొందరు భయపడుతున్నారని... టెక్నాలజీని అభివృద్ధి చేస్తూనే టూరిజంపై దృష్టి పెడితే భారీగా ఉద్యోగ కల్పన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక రంగంలో ప్రతీ రూ. లక్ష పెట్టుబడికి 10 ఉద్యోగాలు సృష్టించవచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు.

### పర్యాటకానికి కొత్త శోభ

కూటమి ప్రభుత్వంలో పర్యాటకానికి కొత్త శోభ వచ్చిందని చంద్రబాబు అన్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాక అన్ని రంగాల్లో విప్లవాత్మక




మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా కల్పించామని చెప్పారు. హెూటళ్లకు కూడా ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చి ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దీని ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని... భవిష్యత్తులో కుంభమేళా తరహాలో పర్యాటక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ రోజుల్లో హెూమ్ స్టే నిర్వహణ అనేది స్మార్ట్ వర్కులో విధానంగా ఉంటుందనేది తన భావనని చెప్పారు. విశాఖలో గిరిజన ప్రాంతాల్లో ఒక మహిళ టూరిజం ద్వారా నెలకు రూ. 50 వేలు సంపాదిస్తోందని... కోనసీమలో ఓ వ్యక్తి తన తండ్రి కట్టిన 80 ఏళ్ల నాటి ఇంటి ప్రాముఖ్యతను పర్యాటకులకు వివరిస్తూ ఉపాధి పొందుతున్నాడని సీఎం వివరించారు. ప్రపంచంలోనే అందమైన పర్యాటక ప్రదేశాలు మన రాష్ట్రంలో ఉన్నాయని... పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఏపీ టూరిజం పాలసీ 2024-29 తీసుకు వచ్చామని చెప్పారు. స్టాంప్ డ్యూటీ మినహాయింపు... కేపిటల్ సబ్సిడీ, SGST రీయింబర్స్‌మెంట్, విద్యుత్ రాయితీలతో పాలసీని ఆకర్షణీయంగా రూపొందించడమే కాకుండా పర్యాటక రంగంలో కొత్త అవకాశాలు సృష్టించామని ముఖ్యమంత్రి తెలిపారు.

### 103 ఎంవోయూలు- రూ.10,644 కోట్ల పెట్టుబడులు

కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో పర్యాటక రంగంలో 103 ప్రాజెక్టులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని, దీని వల్ల రాష్ట్రానికి రూ.10,644 కోట్ల పెట్టుబడులు రానున్నాయని ముఖ్యంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాజ్, ఒబెరాయ్, ఐటీసీ సహా అనేక సంస్థలు తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నాయని వెల్లడించారు. రాబోయే నాలుగేళ్ల కాలంలో 50 వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇప్పటికే విశాఖ, అరకు, కోనసీమ, తిరుపతి, రాజమండ్రిలో 10,000కు పైగా హెూమ్‌స్టేలు ఉన్నాయని... వాటిని టూరిజం అభివృద్ధికి వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, టెంపుల్ టూరిజం వంటి వాటికి వినియోగించుకోవాలన్నారు. తిరుపతికి రోజుకు సుమారు లక్ష మంది వరకూ భక్తులు వస్తున్నారని... తిరుపతిలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే భక్తులు మూడు రోజుల వరకూ స్టే చేసే అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు.

టెంపుల్ టూరిజంతో పాటు 40 బౌద్ధ స్థలాలతో అంతర్జాతీయ బౌద్ధ టూరిజంను ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. కుంభమేళా తరహాలో 100 ఆలయాల్లో టెంట్ సిటీస్‌కు కార్యాచరణ చేపట్టామని... యాంకర్ హబ్‌లుగా విశాఖ, అరకు, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి... వారసత్వ ప్రాంతాలుగా కొండపల్లి, కూచిపూడి, ఏటికొప్పాక, మంగళగిరి, ధర్మవరం వంటి ప్రాంతాలను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### దసరా ఉత్సవాలంటే విజయవాడ గుర్తు రావాలి

నిన్నటి వరకూ దసరా అంటే గుర్తొచ్చేది కలకత్తా, మైసూర్ నగరాలని... ఇకపై విజయవాడ గుర్తుకు వచ్చేలా... 'విజయవాడ ఉత్సవ్'ను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే 8 మెగా ఈవెంట్స్ నిర్వహించామని... గండికోట ఇన్వెస్టర్స్ మీట్, బారువా-మసులా బీచ్ ఫెస్టివల్స్, అరకు చలి ఉత్సవం, ఫ్లెమింగో ఫెస్టివల్, నారీ శక్తి విజయోత్సవ్‌కు మంచి స్పందన వచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు. సీమలో టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేస్తే.... ఉపాధి పెరుగుతుందన్నారు. శ్రీశైలంలో శక్తి పీఠాలు ఉన్నాయని... అక్టోబర్ 16న ప్రధాని శ్రీశైలం వచ్చి పూజలు నిర్వహించనున్నట్టు సీఎం వెల్లడించారు. గండికోట లాంటి సుందరమైన ప్రాంతం దేశంలో మరెక్కడా లేదని... ప్రపంచంలో 8వ అందమైన ప్రదేశం గండికోట అని చెప్పారు. కచ్ వంటి కరువు ప్రాంతాన్ని టూరిజం హబ్ గా తయారు చేశారని... ఆ స్ఫూర్తితో మరింత ముందుకెళ్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ స్కీంల కింద రాష్ట్రంలో 8 టూరిజం ప్రాజెక్టులను రూ.428 కోట్లతో చేపట్టడం రాష్ట్ర పర్యాటకానికి ఊతమిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

### టూరిజం అభివృద్ధికి ఎంతైనా ఖర్చు చేస్తాం

పర్యాటక రంగ అభివృద్ధికి ఎంత డబ్బు అయినా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. రాజమండ్రిని టూరిజం హబ్‌గా తయారు చేస్తామని చెప్పారు. అఖండ గోదావరి ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం సమీపంలోని గోదావరి పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హేవలాక్ బ్రిడ్జిని ఆధునికీకరిస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విశాఖలో 2డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసి 11ప్రాంతాలను పర్యాటకు లు సందర్శించేందుకు అందుబాటులోకి తీసుకొచ్చామని సీఎం చెప్పారు. విశాఖలో క్రూయిజ్ కూడా ప్రారంభించామన్న చంద్రబాబు... గత ప్రభుత్వంలో అన్ని రంగాలతో పాటు పర్యాటక రంగం కూడా దెబ్బతిందని గుర్తుచేశారు. రిషికొండపై రూ.451 కోట్లతో ప్యాలెస్ కట్టారని... అదే డబ్బు టూరిజంపై ఖర్చు పెట్టి ఉంటే లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవని సీఎం చంద్రబాబు అన్నారు.

### అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు

పర్యాటక రంగంలో మార్కెటింగ్ ఎంతో ముఖ్యమైనదని సీఎం చంద్రబాబు తెలిపారు. మన గురించి మనం చెప్పుకుంటే తప్పు లేదన్నారు. మన వివిధ వంటలు, అద్భుతమైన ఆహారం ఎక్కడా దొరకదన్నారు. అలాగే ఆలయాలు, నదీ తీర ప్రాంతాలు, అడవులు, కొండలు... ఇలా ఏపీలో అన్ని ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాలను ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రమోట్ చేయాలని సీఎం సూచించారు. అరకు కాఫీ అనుభూతిని ప్రపంచానికి చెప్పగలిగేలా ప్రధానితో అరకు కాఫీ తాగించామని సీఎం చెప్పారు. కోనసీమలో వాడపల్లి దేవాలయానికి ఇప్పుడు భక్తులు పోటెత్తుతున్నారని చెప్పారు. ఆదాయం పెరిగేలా పర్యాటకులను ఆకర్షించాలన్నా, వారు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నా ఆయా రాష్ట్రాల్లో శాంతి భద్రతలూ ముఖ్యమేనని సీఎం చంద్రబాబు అన్నారు.

### పర్యాటకంలో 20% వృద్ధిరేటు లక్ష్యం

8 శాతం గ్రోత్ ఉన్న పర్యాటకాన్ని 20 శాతానికి పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర-2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దేశంలో అగ్ర భాగాన నిలపాలని... దీనిలో పర్యాటక రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పారు. మన కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలకు మంచి మార్కెట్ లభిస్తుందని వివరించారు. మన చేనేత ఉత్పత్తులు, మన కలంకారీ వస్తువులకు డిమాండ్ పెరుగుతుందని... దీనివల్ల ఆయా వర్గాల ప్రజల ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, టూరిజం శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్వదేశీ నెట్‌వర్క్‌తో భారతీయ టెక్నాలజీకి శక్తి


- మోదీ నాయకత్వంలో దేశం సాంకేతిక అభివృద్ధి
- భారతీయ 4జీ నెట్‌వర్క్ విప్లవం
- బీఎస్ఎన్ఎల్ - దేశ కమ్యూనికేషన్ హబ్
- డిజిటల్ పేమెంట్స్ గ్లోబల్ విజయం
- స్మార్ట్ ఫోన్లతో ఆర్థిక ప్రగతి
- ఏపీలో డిజిటల్ సేవల విస్తరణ
- భవిష్యత్తు టెక్నాలజీలు: ఏఐ, 6జీ, క్వాంటం
- మారుమూల గ్రామాలకు 4జీ కనెక్టివిటీ



**విజయవాడ, సెప్టెంబర్ 27(ఎల్లో సింగం):** భారతదేశం ఎప్పటికీ నడిపించే నాయకుడు లేకపోవడంతో ఇన్నేళ్లుగా ఎన్నో అవస్థలు ఎదుర్కొంది. అయితే, ఈ రోజుల్లో ప్రధాని నరేంద్ర మోదీ సరైన నాయకుడిగా, సరైన స్థానంలో ఉండటంతోనే దేశం విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. స్వదేశీ 4జీ నెట్‌వర్క్ లాంటి తాజా ప్రాజెక్టులు ఈ మార్పుల స్పష్టమైన సాక్ష్యాలు. 1995 నుండి నేను భావించినట్లుగానే దేశం టెక్నాలజీ మరియు సమాచార సాంకేతిక రంగాల్లో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. గతంలో టెలికాం రంగానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. డీ-రెగ్యులేషన్ కోసం తీసుకున్న సరైన నిర్ణయాల వల్ల టెలికాం రంగంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం దేశంలో ఒక శక్తివంతమైన కమ్యూనికేషన్ సంస్థగా ఎదిగింది. భారతదేశం తయారు చేసిన కోవిడ్ వ్యాక్సీన్లు వందకు పైగా దేశాల్లో ప్రజలను రక్షించాయి. అదే సమయంలో తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ వంటి దేశాల్లో కూడా విజయవంతంగా వాడుకుంటున్నారు. భారతదేశం తయారు చేసిన టెక్నాలజీ ఉత్పత్తులు విదేశాలలో పెద్ద ఆదరణ పొందుతున్నాయి. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌కు 1 బిలియన్ పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మనం ఇప్పుడు నాలెడ్జి ఎకానమీ దశలో ఉన్నాం. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించటం ఈ 4జీ సాంకేతికత వల్లే సాధ్యమైంది. మేక్ ఇన్ ఇండియా పథకంలో భాగంగా దేశంలో తయారైన సెల్‌ఫోన్లను ప్రపంచ దేశాలు వినియోగిస్తున్నాయి. 14.3 లక్షల పైగా డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు స్మార్ట్‌ఫోన్లను ఉపయోగించి తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చుకుంటు న్నారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా వారి జీవన ప్రమాణాలు పెరిగాయి. 2030 నాటికి 6జీ టెక్నాలజీ కూడా అందుబాటులోకి రానుంది. దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి, రోజూ 4 పెటాబైట్ల డేటాను అందించడం బీఎస్ఎన్ఎల్ విజయంగా పేర్కొనదగ్గ విషయం. ఇంకా 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించడం దేశాభివృద్ధికి కీలకమైన ముందడుగు. స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక సంఘటనగా నిలుస్తోంది. 4జీ స్టాక్‌ను దేశీయంగా తయారు చేసే అత్యల్ప దేశాల్లో భారత్ ఒకటిగా మారింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రధాని మోదీ బీఎస్ఎన్ఎల్‌కు అదనపు నిధులు కేటాయించి సంస్థను శక్తివంతంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం AI, క్వాంటం టెక్నాలజీలు రియాలిటీగా మారాయి. 2026 జనవరిలో క్వాంటం వ్యాలీని అందుబాటులోకి తెస్తాం. ఇప్పుడు దేశంలో 90 శాతం డిజిటల్ లావాదేవీలు విదేశీ యాప్స్ ద్వారా జరుగుతున్నాయి. ఈ పరిస్థితి తప్పనిసరిగా మార్చాలి. మన పేటెంట్ల నమోదు పరిమాణం గరిష్టంగా పెరిగి భారతీయులు ప్రపంచంలో ఇన్నోవేషన్‌లో నెంబర్ వన్‌గా నిలవాల్సిన అవసరం ఉంది.

# చీరాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు భరోసా..!

- ముఖ్యమంత్రిచంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే MM కొండయ్య.
-చీరాల అభివృధి,రాజకీయ అంశాల పై కొద్దిసేపు చర్చ.
-నియోజకవర్గ అభ్యున్నతికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చిన బాబు.





చీరాలఎల్లో సింగం
చీరాల అభ్యున్నతికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకి భరోసా ఇచ్చారు. ఏపీ శాసనసభ సమావేశాల అనంతరం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలోముఖ్యమంత్రిచంద్రబాబున ు చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో లేవనెత్తిన ముఖ్యమైన అంశాలు అయినటువంటి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కుందేరు ప్రక్షాళనకు నిధులు మంజూరు, చేనేత టెక్స్ టెక్స్ పార్క్ నిర్మాణ ప్రతిపాదన , కుందేరు ప్రక్షాళనకు నిధులు మంజూరు, చేనేత టెక్స్ టెక్స్ పార్క్ నిర్మాణ ప్రతిపాదన చీరాల తీర ప్రాంతాన్ని పర్యాటకరంగా అభివృద్ధి చేసేందుకు నిధుల మంజూరు తదితర అంశాల గూర్చి సీఎం చంద్రబాబుకి ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య క్షుణ్ణంగా వివరించారు. ఇదే క్రమంలో నియోజకవర్గంలోని రాజకీయ ప్రస్తుత పరిస్థితుల పై చర్చసాగింది. మరోవైపు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న సందర్భాన్ని ఎమ్మెల్యే కొండయ్య సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చీరాల అభివృద్ధి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. చీరాల ప్రాంతం తెదేపాకు కంచుకోట అన్ని విధాల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ పై ఉందన్నారు. బీసీలు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో వారి అభ్యున్నతికి కూడా పెద్దపీట వేస్తామని భరోసా కల్పించారు. ఇదే క్రమంలో చేనేత టెక్స్టైల్ వర్క్ వీలైనంత త్వరలో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. మొత్తంగా చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు అన్ని విధాల సహకరిస్తామని ఎమ్మెల్యే కొండయ్యకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## శృంగవరపుకోట నియోజకవర్గ సమస్యలపై సీఎంకు

### వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట ఎల్లో సింగం సెప్టెంబర్ 27:-
శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోరానని నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని సమస్యలను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి త్వరలోనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు



## క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు,

### వ్యవసాయ అధికారులుతెగుళ్ల నివారణకు చర్యలు



సీతంపేట సెప్టెంబర్ 27(ఎల్లో సింగం)
సీతంపేటమండలంపాతపనుకోవలసగ్రామసమీపంలోని ఎన్టి రంగా వ్యవసాయ పరిశోధన స్థానంశాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారులు శనివారం క్షేత్రపర్యటన చేపట్టారు. పంటల్లోపురుగులు, తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా ప్రస్తుతం ఉన్నపంటల పరిస్థితులపై చర్చించారు. యూరియా కొరత ఉన్న తరుణంలో నానోయూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వరి, రాగులు, ఇతరముఖ్యమైన ఖరీఫ్ పంటల దిగుబడికి తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు సూచనలిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ విస్తరణ శాస్త్రవేత్త పి. వెంకటరావు, వ్యవసాయ శాఖ ఎడిలుపి.సత్యవతి, రత్నకుమారి, శారద, ఎఒ వై. వాహిని, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ నటుడు

## అవసరాల శ్రీనివాస్ నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్

### ఐదు పుస్తకాల రచయిత సూర్యదేవర రామకృష్ణ

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
నందిగామ కు చెందిన సూర్యదేవర రామకృష్ణ రాసిన మానవత్వం వర్సెస్ దేవుడు దేవుని పూజలో అంగులు ఆర్భాటాలు మనశ్శాంతి అవసరానికి మించి తినడం ఆధునిక మనిషి దృష్టితి నేటి రాజకీయాలు ఐక్యతకు విఘాతం పుస్తకాలు నందిగామ రామకృష్ణ ప్లాజాలో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హీరో అవసరాల శ్రీనివాస్ మార్కెట్ యార్డ్ వైస్ అమ్మినేని జోల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జోల ప్రసాద్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జోల ప్రసాద్ మాట్లాడుతూ నందిగామ లో ఇలాంటి కార్యక్రమం జరగటం ఈ కార్యక్రమంలో నాకు మాట్లాడుతుంటే నాకు మాటలు రావడం లేదు ఎందుకంటే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి ఎలాంటి పరిస్థితి లో అయినా రావాలి అని అనుకోని ఇక్కడ సభలో జనాలు ఉంటారో లేదో అనుకున్న అన్ని సక్రమంగా జరగడం పుస్తకావిష్కరణ సభ సక్సెస్ అవడం నాకు చాలా సంతోషంగా ఉందని చెప్పడం జరిగింది తదుపరి పుస్తక రచయిత సూర్యదేవర రామకృష్ణ




మాట్లాడుతూ నేను రాసిన ఈ ఐదు పుస్తకాలు నా జీవిత చరిత్ర ఇందులో మన జాతికి ప్రజానీకానికి ఉపయోగపడేవి చాలా ఉన్నాయని ఆయన ప్రసంగించారు ఇందులో పెనుముఖ్యంగా రాసిన రెండు పుస్తకాలను ఇప్పుడున్న జాతి ప్రజలందరూ చదివి ఈ పాటిస్తే సమాజం బాగుపడుతుందని ఆయన నమ్మకం అన్నరు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## రిజిస్ట్రార్ అడ్డాయికి ఘన సన్మానం



సీతంపేట సెప్టెంబర్27(ఎల్లోసింగం)
శ్రీకాకుళం జిల్లాలో అంబేద్కర్ యూనివర్సిటీలోరిజిస్ట్రార్గా ఉద్యోగోన్నతి పొందిన బిడ్డిక అడ్డాయిని భారతిఇంటర్నేషనల్ స్కూల్లో సామాజిక కార్యకర్త ఎస్ పెంటయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. శాలువాతోసత్కరించారు. భామిని మండలం నల్లరాయిగూడ చెందిన బిడ్డికఅడ్డాయి ఉన్నతస్థాయిలో నిలవడం గర్వకారణమని, మరెన్నో ఉన్నతపదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకొండఎస్ ఒ సవర భాస్కరరావు, డిఇ హేమంత్ కుమార్ రాజు, బేన్నాయిమాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు

ఎల్లో సింగం న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలిపారు.
ఎనిమిది రోజులపాటు జరిగాయి అసెంబ్లీ సమావేశాలు. 23 బిల్లులు సభలో ప్రవేశపెట్టామని..
అన్ని బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని పేర్కొన్నారు. మూడు బిల్లులు ఉపసంహరణ చేశామని వెల్లడించారు.
అసెంబ్లీలో ఆరు అంశాలపై లఘుచర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో శాసనసభ నిరవదిక వాయిదా వేశామని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.



# కురుబల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి (ఎల్లో సింగం)

అమరావతి : కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, ఆ సామాజిక వర్గీయులు శనివారం కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కురుబలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని, ఎంపీలుగా ఇద్దరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించారని తెలిపారు. కేబినెట్ లో కూడా బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ బాధ్యతలు కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు అప్పగించారని తెలిపారు. ఈ పదవుల కేటాయింపే కురుబలపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కురుబల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురబ సంక్షేమ సంఘ ప్రతినిధులు బెల్లెరెడ్డి ప్రసాద్, కార్యదర్శి మేజారి సదాశివ తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి

- ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో 6 వ రోజు కొనసాగిన జీఎస్టీ అవగాహన కార్యక్రమం.
- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
- జీఎస్టీ 2.0తో ప్రజలు, వ్యాపారస్తులు చాలా సంతోషంగా ఉన్నారు.
- ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన జీఎస్టీ సంస్కారణలు దేశ వ్యాప్తంగా ప్రజలకు దసరా కానుక లాంటివి.
- సూపర్ సిక్స్ అమలుతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సార్థ్యంలో రాష్టంలో సంక్షేమ పాలన కొనసాగిస్తుంది.
- జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయి.
- టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి.






నెల్లూరు (ఎల్లో సింగం)

పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 సంస్కరణల వలన కలిగే ప్రయోజనాలపై గత ఐదు రోజుల నుంచి నెల్లూరు నగర ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి శనివారం నవాబుపేట ప్రాంతంలో పర్యటించారు. స్థానిక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం నవాబు పేట ప్రాంతంలోని స్థానికులు మరియు వ్యాపారస్తులతో జివిస్టి 2.0 వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందన్నారు.జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. దీనిద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ఎంపీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నిత్యావసర సరుకులలో 47% వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించడం గొప్ప విషయం అన్నారు. జీఎస్టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.గత ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, మంత్రిగా నారాయణను గెలిపించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్ జీఎస్టీ 2.0 అని వెల్లడించారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు పొదుపు అవుతుందని పేర్కొన్నారు. మొబైల్స్, టీవీలు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్ వంటి అన్ని వస్తువుల ధరలు తగ్గుదలతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామనీ పెరుగుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఇటుక ఇటుక పేర్చినట్లు దేశ ఆర్థిక రంగ బలోపేతానికి సంస్కరణలు అమలు చేస్తున్న నిజమైన నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పారు. గతంలో 2 లక్షలు ఆదాయం ఉన్నా ఆదాయపన్ను విధించే వారని, కానీ నేడు సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు. సీఎం చంద్రబాబు గారి పాలనలో రాష్ట్రం పురోగమిస్తోందని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సారధ్యంలో నెల్లూరు జిల్లా అభివృద్ధిలో ముందుకెళుతుందన్నారు. ఎంపీ సహకారంతో ఇప్పటికే జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు సమకూరాలని మరిన్ని ప్రాజెక్టులు తెచ్చేందుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేస్తూ వందలాది మందికి ట్రై సైకిల్స్ అందించారని, త్వరలోనే విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.కోటేశ్వరరావు , Rహరిబాబు , జాన్ డేవిడ్, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, ముదూరి కనకేశ్వర రావు,అంచల సారథి, కే.లక్ష్మి నారాయణ , వై.నీరజ్,S.వసంత్, కుక్క ప్రభాకర్, చైతన్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ముప్పు ఫీల్డ్ విజిట్, ప్రజలకు అప్రమత్తం సూచనలు కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం,(ఎల్లో సింగం)

జిల్లాలో అధిక వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో, పై ప్రాంతాల నుంచి గోదావరి నదిలోకి వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈరోజు సాయంత్రం గాని ఉదయం గాని మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని కూడా వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆమె సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, ఆల్కాట్ గార్డెన్స్, గౌతమీ ఘాట్ మరియు లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆల్కాట్ గార్డెన్ వద్ద 6 కుటుంబాలు, గౌతమీ ఘాట్ వద్ద 15 కుటుంబాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. వరద ముప్పు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, ఇరిగేషన్ ఎస్.ఈ. కె.గోపినాథ్, అర్బన్ తహసీల్దార్



పాపారావు, ఇరిగేషన్ డి.ఈ. ఆనంద్ బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు

# వేమిరెడ్డి దంపతుల గొప్ప మనసు

- శ్రీవారి సేవకులైన టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ
- బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా వస్త్రాలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు
- దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది
- టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు

టిటిడి సిబ్బందికి వస్త్ర వితరరణ చేసి మరో సారి వేమిరెడ్డి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి సేవలో పాల్గొంటున్న వేలమంది తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గార్లువస్త్ర బహుకరణ చేశారు. శనివారం ఎంపీ వేమిరెడ్డి దంపతులు.. టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు గారి చేతుల మీదుగా టీటీడీ సిబ్బంది, వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు, లడ్డూ పోటు వర్కర్స్, కల్యాణకట్టలో విధులు నిర్వహించే సిబ్బంది, అలాగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న ఇతర విభాగాల సిబ్బందికి వారు వస్త్రాలు అందించారు. తమ సేవలు గుర్తించి ఏటా వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయా విభాగాల ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాలుగా టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామివారికి సేవలు చేసే వారికి సేవ చేయడంస్వామివారికి సేవలు చేసే వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు వంటి వివిధ విభాగాల సిబ్బందికి వస్త్ర బహుకరణ చేపట్టామన్నారు. శ్రీవారి ఆలయంలో వివిధ సేవలు చేసే సిబ్బందిని గుర్తించి ఎంతో గొప్ప మనసుతో వస్త్ర బహుకరణ చేపట్టిన వేమిరెడ్డి దంపతులకు టీటీడీ ఛైర్మెన్ బిఆర్ నాయుడు గారు అభినందనలు తెలియ



జేశారు. బ్రహ్మోత్సవాలు అంటే పండుగ వాతావరణమని, ఇలాంటి వాతావరణంలో కొత్త బట్టలు పెట్టడం హర్షణీయమన్నారు. దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. వేంకటేశ్వరస్వామివారి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉన్న వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి ఆశీసులు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బందికి వస్త్ర బహుకరణ నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై విహరించిన శ్రీవారు

## - వాహన సేవలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడుకొండల స్వామి వాహన సేవలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. స్వామి వారు రోజుకోక వాహనంపై తిరుమాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తున్నారు. శనివారం ఉదయం స్వామి వారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సేవలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. క్షీరసాగర మదనంలో పాలసముద్రంలో ఉద్భవించిన దివ్యమైన వృక్షం



కల్పవృక్షం.క్షీరసాగర మదనంలో పాలసముద్రంలో ఉద్భవించిన దివ్యమైన వృక్షం కల్పవృక్షం. కోర్కెలు తీర్చే వాహనంగా భక్తులు విశ్వసిస్తారు.



మనిషిలో ఉండే పాపాలు పోయి మంచి కలగాలనే సంకల్పంతో భగవంతుడి వద్దకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో కల్పవృక్షవాహన సేవనుదర్శించుకుంటారు.

# మహిళాభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తాం

- మహిళలు, చిన్నారుల రక్షణే ప్రధాన ధ్యేయం
- అసెంబ్లీ జాయింట్ కమిటీల సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే పరిటా సునీత
- అసెంబ్లీ ప్రాంగణంలో ఉభయసభల స్పీకర్ల ఆధ్వర్యంలో సమావేశం





ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో మహిళాభ్యున్నతికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు అసెంబ్లీలో నియమించిన ఎనిమిది జాయింట్ కమిటీలలోని సభ్యుల తొలి సమావేశాన్ని నిర్వహించారు. మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యే సునీత మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యే సునీత అసెంబ్లీలో నియమించిన ఎనిమిది జాయింట్ కమిటీలలోని సభ్యుల తొలి సమావేశాన్ని నిర్వహించారు. మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. శాసనసభకు పనిభారం ఎక్కువగా ఉన్నందున కమిటీలు.. బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవాల్సిన అవసరం ఉందని ఉభయసభల స్పీకర్లు సభ్యులకు సూచించారు. కమిటీ సభ్యులు జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని చర్చించి పరిష్కార మార్గాలను సూచించాలని చెప్పారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటనలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చట్టసభలకు ఈ కమిటీలు ఎంతో కీలకంగా మారబోతున్నాయన్నారు. ముఖ్యంగా శాసనసభలో అన్ని అంశాలు చర్చించే అవకాశం ఉండదని.. క్షేత్ర స్థాయిలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు పడే ఇబ్బందులు చాలా ఉన్నాయన్నారు. మహిళాభ్యున్నతి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం అందిస్తున్నారని.. అయితే ఇంకా క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం మరింత పకడ్బందీగా చట్టాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రాంతంలో గమనిస్తున్న అన్ని అంశాలను మహిళా, శిశు కమిటీ ఛైర్మన్ ద్వారా సభాపతుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# డ్రైఫ్రూట్ల మాలలతో శోభాయమానంగా స్నపన తిరుమంజనం





**తిరుమల,సెప్టెంబర్ 27(ఎల్లో సింగం)**
శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారి ఉత్సవ రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారి ఉత్సవ మూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అద్భుతంగా పార్వతీపురం రైల్వే స్టేషన్

## శాసన సభ్యులు బోనెల విజయచంద్ర

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
కూటమి ప్రభుత్వ హయాంలో పార్వతీపురం రైల్వే స్టేషన్ ను ఒక అద్భుతమైన స్టేషన్ గా తీర్చిదిద్దుతామని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర తెలిపారు. ఆ నమ్మకం తనకు ఉందని అభిప్రాయపడ్డారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఒడిశాలో ప్రారంభించిన అమృత్ భారత్ స్పెషల్ శనివారం సాయంత్రం పార్వతీపురం రైల్వే స్టేషన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా రవాణా శాఖ డైరక్టర్ డి.శ్రీనివాసరావు,ఏడీఆర్ఎం శాంతారామ్ తో కలిసి శాసనసభ్యులు ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ భారత్ స్పెషల్ రైలుని పార్వతీపురంలో స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. గతేడాది ఇదే సమయంలో వందేభారత్ రైలును స్టేషన్ లో ఆహ్వానం పలికామని, ఈ ఏడాది అమృత్ భారత్ రైలును రప్పించడం జరిగిందని అన్నారు. ఈ స్టేషన్ కు రప్పించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కోరిన వెంటనే స్పందించి, కేంద్ర మంత్రితో మాట్లాడి రైలుని రప్పించడం జరిగిందని గుర్తుచేశారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వం వలన సాధ్యమైందన్న ఆయన పార్వతీపురం నుంచి హైదరాబాద్, తిరుపతికి రైళ్లు వెళ్లాలానేది తన కోరికని అన్నారు. ఆ అవకాశం ఉందని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి చైర్మన్ కు అందజేయడం జరిగిందని, పేర్కొన్నారు. త్వరలో కచ్చితంగా పార్వతీపురం రైల్వే స్టేషన్ ను ఒక అద్భుతమైన స్టేషన్ గా మారబోతుందని భరోసా ఇచ్చారు. త్వరలో ఈ స్టేషనుకు ఒక ఎస్కలేటర్, లిఫ్ట్ లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి రాబోతున్నాయని, అంతేకాకుండా పార్వతీపురం పైనుంచి వెళ్లే ప్రతి రైలును జిల్లా ప్రజలు వినియోగించుకునేలా చేయడం నా బాధ్యత అని స్పష్టం చేశారు. గతంలో బొగ్గు, డీజిల్ ఇంజన్లు ఉండేవని, ప్రస్తుతం వాటితో పని లేకుండా నడిచే రైళ్లు ఈ పదేళ్లలో వచ్చాయని, ఇది కేవలం ఎన్డిఏ ప్రభుత్వంలోని నరేంద్ర మోదీ వలన అయిందని వివరించారు.త్వరలో బుల్లెట్ ట్రైనులు కూడా ఈ కేంద్ర ప్రభుత్వ హయాంలో రాబోతున్నాయని అన్నారు.
రవాణా శాఖ డైరక్టర్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జిల్లాకు కొత్తగా అమృత్ భారత్ రైలు రావడం నూతన శోభ



వచ్చినట్లయిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏడీఆర్ఎం శాంతారామ్ మాట్లాడుతూ బ్రహ్మపూర్ నుంచి ఉద్నాకు రైలును పార్వతీపురంలో ఆహ్వానించుకోవడం జరిగిందని, ఇది శుభదాయకమని తెలిపారు.

# సూపర్ జి. ఎస్. టి -సూపర్ సేవింగ్స్ పై అవగాహన పెంచుకుందాం

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ

**కలికిరి ఎల్లో సింగం**
సూపర్ జి. ఎస్. టి -సూపర్ సేవింగ్స్ పథకం పై అవగాహన, చైతన్యం కలిగి ఆర్థికంగా డబ్బు ఆదా చేసుకుని ఆరోగ్యాంగా ఉందామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాకాధికారి ఆదేశాల మేరకు శనివారం కలికిరి మండల కేంద్రం లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం లో హాజరైన మహిళలకు జి. ఎస్. టి. 2.0 వలన కలుగు ఆర్థిక ప్రయోజనం, కాన్సర్స్, జీవనసైలీ లో మార్పులు, టి. బి వ్యాధి, కిలకారి ఫోన్ కాల్స్ పై అవగాహన కల్పించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వం ఇటీవల జి. ఎస్. టి ఈ నెల 22వ తేదీ ప్రధాన మంత్రి జి. ఎస్. టి తగ్గించడము వలన సాదారణ పేద, మధ్య తరగతి, అందరికి ప్రయోజనం చేకూరడం జరిగిందనీ,ఈ నెల 25 నుండి అక్టోబర్ 19వ తేదీ వరకు నాలుగు వారాల పాటు జి. ఎస్. టి తగ్గింపుల పై జిల్లా వ్యాప్తంగా శాఖల వారీగా ప్రజల్లో జి. ఎస్. టి తగ్గింపు ప్రయోజనం తెలియపరచి చైతన్య పరచి ఆర్థికంగా పొదుపు చేసుకోవడము గురించి జాగృతి చేయాలని తెలిపారు. 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఇంటింటికి జి. ఎస్. టి. పలాలు అనే కార్యక్రమం ద్వారా 30వ తేదీ నుండి అక్టోబర్ 6వ తేదీ వరకు వ్యవసాయం, ఉద్యానవనం, ఉపాధి హామీ, ఇతర వృత్తులు పై అవగాహన, 7వ తేది నుండి 13వ తేదీ వరకు మానవ వనరులు, విద్య, ఆరోగ్యం, అభివృద్ధి సాధికారత పై అవగాహన, 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు వికాస్ విశ్వాస నమ్మకమైన అభివృద్ధి పై అవగాహన కల్పిస్తు ర్యాలీ లు, సమావేశలు, క్విజ్ పోటీలు, సెమినార్లు, వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.చివరగా 19వ తేదీ జిల్లా స్థాయి, మండల స్థాయి లలో వికాస్ విశ్వాస నమ్మకమైన అభివృద్ధి పై అవగాహన కల్పిస్తు ర్యాలీ లు, సమావేశలు, క్విజ్ పోటీలు, సెమినార్లు, వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.చివరగా 19వ తేదీ జిల్లా స్థాయి, మండల స్థాయి లలో సామూహిక దీపావళి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సూపర్ జి. ఎస్. టి. సూపర్ సేవింగ్స్ కో ఆరోగ్య శాఖ కు సంబందించిన కొన్ని రకాల కాన్సర్ మందులు పై 12%ఉన్న జి. ఎస్. టి. పూర్తి గా రద్దు చేశారు. డైగ్నోస్టిక్ కిట్స్ పై 12%నుండి 5%కు తగ్గించారు. సర్జికల్ గూడ్స్ పై 18%నుండి 12%,, లిఫెస్టైల్ మార్పు కు వినియోగించు క్రీడా పరికరాలపై కూడా 12% నుండి 5%వరకు ఆలోచన శక్తిని పెంచే ఇండోర్ గేమ్ గూడ్స్ పై కూడా 12% నుండి 5%జి. ఎస్. టి తగ్గించారు.టూత్ పేస్ట్, హెయిర్ ఆయిల్, శాంపుల పై 18%నుండి 5%, ప్యాకేజీడ్ ఫుడ్స్, డైరీ, ప్యాకేజీడ్ పరోటా లపై 18%నుండి 0%, పానీయాలపై 18%నుండి 5%, ప్యాకెడ్ వాటర్, స్నాక్స్




పై 12%నుండి 5%,చాకోలెట్స్, న్యూట్రిషన్ డ్రింక్ లపై 18%నుండి 5%,జి. ఎస్. టి. తగ్గించడం జరిగిందనీ కావున మనమందరం ప్రజా ఆరోగ్యానికి దోహదం చేసే జి. ఎస్. టి. 2.0 ప్రయోజనం లో లబ్ది పొంది పొదుపు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం స్వస్థ నారీ సశక్త పరివార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. శా%శీ%తకుమారి, పర్యవేక్షకులు గిరిజమ్మ, సుధాకర్, ఎమ్. ఎల్. హెచ్. పీ /సి. హెచ్. ఓ లు పావని, నాగవేణి, ఏ. ఎన్. ఎమ్ లు మాదవి, రెడ్డీబి,మగ ఆరోగ్య కార్యకర్తలు షఫీవుల్లా, జగన్మోహన్ అంగన్వాడీ టీచర్స్ అమ్మాజీ, ప్రసన్న, రెడ్డిరాని, తిరుమల, ఆశాకార్యకర్తలు ధనలక్ష్మి, రెడ్డెమ్మ, అరుణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి అఖిలభారత డ్వాక్రా బజార్

**- 244 స్టాల్స్‌లో ప్రముఖ ఉత్పత్తుల ప్రదర్శనసరస్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

విజయనగరం, ఎల్లో సింగం న్యూస్

దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ స్వయం సహాయక సంఘాలు తాము రూపొందించే పేరెన్నికగన్న ఉత్పత్తుల ప్రదర్శనకు అఖిల భారత డ్వాక్రా బజార్ (సరస్) గొప్ప వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి, తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించే ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. ఆదివారం నుంచి మనందరికీ అందుబాటులో, విజయనగరం పట్టణంలో ప్రారంభం కానున్న ఈ ప్రదర్శనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ విజయనగరం పట్టణంలో ప్రారంభం కానున్న ఈ ప్రదర్శనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి తమ చాంబర్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, దసరా వేడుకలు, విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక మాన్సాస్ గ్రౌండ్లో ఈ నెల 28 నుంచి అక్టోబరు 8వరకు అఖిల భారత డ్వాక్రా బజార్ నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం 244 స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్టాల్స్‌లో దేశంలో పేరుపొందిన డ్వాక్రా మహిళా సంఘాలు తయారు చేస్తున్న దేశీయంగా, అంతర్జాతీయంగా పేరుపొందిన హస్తకళలు, కలంకారీ, చేనేత ఉత్పత్తులు, వెదురు ఉత్పత్తులు, ఆర్టిఫిషియల్ నగలు, డ్రైఫ్రూట్స్, వివిధ రకాల తినుబండారాలు, పచ్చళ్లు, జ్యూట్‌బోర్డు ఉత్పత్తులు, నాబార్డ్, తెలంగాణా రాష్ట్ర ఉత్పత్తులైన పోచంపల్లి, గద్వాల్ వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఉంచి విక్రయిస్తారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి 26 జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంతో పాటుగా నాబార్డ్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, స్త్రీనిధి, సిజిజిబి, ఎపిజివిబి, మెప్మా, ఆర్‌వైఎస్ఎస్, యుబిఐసి, ఎస్‌బిఐ, డిసిసిబి, కెనరా బ్యాంకు, పిఎన్‌బి, బిఓబి, బిఓఐ, మాన్సాస్ వారి ఆర్థిక సహాయంతో ఈ సరస్‌ను



ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సెర్ప్, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సరస్‌కు నగరపాలక సంస్థ, పోలీస్, వైద్యారోగ్యశాఖ, విపత్తుల నివారణాశాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. సరస్‌లో భాగంగా ఈ నె 29 నుంచి అక్టోబరు 7 వరకు ప్రతిరోజూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా గత ఏడాదిలాగే ఇదే ప్రదేశం వద్ద పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎగ్జిబిషన్ ను ఉచితంగా సందర్శించవచ్చునని, వివిధ రకాల ఆహార పదార్థాలతో ఫుడ్ కోర్టును కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

### పండగ లో ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలి

### ఆర్.డి.ఓ దాట్ల కీర్తి





విజయనగరం, ఎల్లో సింగం న్యూస్

వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతావరణ పరిస్థితుల్ని దృష్టి లో పెట్టుకొని ఏర్పాట్లను చేసుకోవాలని ఆర్.డి.ఓ దాట్ల కీర్తి తెలిపారు. పండగ లో కూడా అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. శనివారం ఆర్.డి.ఓ తన ఛాంబర్ లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అధికారులంతా సమన్వయం తో పని చేసి అమ్మవారి ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. గుడి లోపల దేవస్థానం సిబ్బంది ఎక్కువ మంది ఉండడం తో భక్తుల తోపులాట జరుగుతోందని, లోపల తక్కువ మంది సిబ్బంది ఉండేలా చూడాలని దేవస్థానం సిబ్బందికి సూచించారు. వి.ఐ.పి దర్శనాలను ఒక్క నిమిషం లో పూజ పూర్తి చేయాలనీ తెలిపారు. ఉత్సవాలకు డొనేషన్లు ఇచ్చిన వారికి ఎల్.ఈ.డి స్క్రీన్ల పై ఉచితంగా ప్రచారం చేసుకునే అవకాశాన్ని ఇవ్వాలని తెలిపారు. సి సి కెమెరా లను ఏర్పాటు చేయాలనీ, పారిశుద్యం కోసం షిఫ్ట్ లలో సిబ్బందిని వేయాలని, బయో తొఇలెత్లను ఏర్పాటు చేసి, అవసరమైన నీటిని కూడా ఏర్పాటు చేయాలన్నారు . పండగలలో తాగు నీటి సమస్య లేకుండా నాణ్యమైన నీటిని సరఫరా చేయాలనీ, ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలని తెలిపారు. సిరిమాను తిరిగే ప్రాంతాల్లో పాత భవనాల యజమానులకు నోటీసు లు జారీ చేసి ఆ భవనాల పై మనుషులు లేకుండా చూడాలని తెలిపారు. బారికాడింగ్ పటిష్టంగా ఉండాలని ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య వాహనాలను 24/7 ఏర్పాటు చేయాలనీ తెలిపారు. డి.జే సౌండ్స్ లేకుండా చూలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా పండగ జరిగేలా అధికారులంతా చూడాలని తెలిపారు.ఈ సమావేశం లో డి.ఎస్.పి ఆర్. గోవిందరావు, తహసిల్దార్ కూర్మనాద్ , డి.సి.హెచ్ ఎస్. పద్మశ్రీ రాణి పోలీస్, దేవస్థానం సిబ్బంది, ఆర్ అండ్ బి , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## గరుడ సేవ కోసం తిరుమల చేరిన గొడుగులు





తిరుమల, సెప్టెంబర్ 27 (ఎల్లో సింగం)

తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ సేవ కోసం చెన్నైకు చెందిన హిందూ ధర్మార్ధ సమితి తరపున 9 గొడుగులు శనివారం తిరుమలకు చేరాయి.ఈ గొడుగులనుసదరు సమితి ట్రస్టీ ఆర్.ఆర్. గోపాల్ జీ టిటిడి చైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ లకు అందజేశారు. వరుసగా 21వ సారి శ్రీవారికి గొడుగులను సమర్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ డాలర్ దివాకర్ రెడ్డి శ్రీమతి పనబాక లక్ష్మి శాంతా రామ్, శ్రీమతి ప్రశాంతి, కృష్ణ మూర్తి వైద్యనాథన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా ..

### -స్వగ్రామంలో సుజనా ..

విజయవాడ, ఎల్లో సింగం న్యూస్

పెద మద్దాలి, భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి. తమ స్వగ్రామం పామర్రు మండలం, పెద మద్దాలి గ్రామంలో కొలువైన భ్రమరాంబ మల్లేశ్వర స్వామిని మాజీ కేంద్ర మంత్రి వర్యులు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి దర్శించుకున్నారు. ఆలయ ఈ ఓ ,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు సుజనా కు స్వాగతం పలికారు. ఆలయం లో ఎమ్మెల్యే సుజనా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే సుజనా చౌదరి ని కోరారు భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయం విష్ణాలయం,అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలపడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. తమ తాతయ్య ఊరు పెద మద్దాలి రావడం సంతోషం గా ఉందని ఎమ్మెల్యే సుజనా తెలిపారు .



అనంతరం తమ నాన్న ,తాతయ్యగారు నివసించిన ఇంటికి వెళ్లి పరిశీలించారు. గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడారు.. చిన్న నాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే సుజనా గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడం తో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.




విజయనగరం నియోజకవర్గం
ఎల్లో సింగం న్యూస్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు తెలియజేసి వాటి ద్వారా లభించే ప్రయోజనాలను వివరించే ఉద్దేశంతో ఈరోజు విజయనగరం పట్టణం గంటస్తంభం కూడలి నుండి ఎంజీ రోడ్డులో కరపత్రాలను పంపిణీ చేసిన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున మరియు పార్టీ నాయకులు

# వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలి

**- అందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలి**

**- వ్యాధులను నిర్లక్ష్యం చేయకండి**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు, సెప్టెంబర్ 27(ఎల్లో సింగం)
ప్రతి మహిళ కుటుంబానికి వెన్నెముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, ఆ ఊరు, ఆ మండలం, ఆ జిల్లా, ఆ రాష్ట్రం, ఆ దేశం సుఖ సంతోషాలతో ఉంటుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు పేర్కొన్నారు. శనివారంచిత్తూరులోని మురుకంబట్టు నందు GVGకళ్యాణ మండపం నందు జిల్లావైద్య, DCHO,ICDS శాఖాల ఆధ్వర్యంలో స్వస్తినారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలలో ఆరోగ్య బిరాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు ప్రారంభించారు. గర్భవతులకి శ్రీమంతం కార్యక్రమంలో MPపాల్గొన్నారు. GVG కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో నెలకు రెండు లేక మూడు వైద్య శిబిరాలను నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ మారు ప్రత్యేకతగా దేశ ప్రధానమంత్రి స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కుటుంబానికి మహిళ వెన్నెముక లాంటిదని అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే తన కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని అలాగే మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది, ఊరు బాగుంటుంది, జిల్లా బాగుంటుంది, రాష్ట్రం బాగుంటుంది, దేశం కూడా బాగుంటుందని అన్నారు. మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలని అన్నారు. వైద్య శిబిరాలు ఆరోగ్యాలు సరిగా లేనప్పుడు వారు మాత్రమే వస్తారని అలా కాకుండా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రొమ్ము క్యాన్సర్ రాకుండా ఏం చర్యలు తీసుకోవాలి, గైనిక్ సమస్యలు రాకుండా ఏమి చర్యలు తీసుకోవాలి, టీబి, మధుమేహ వ్యాధి తదితర రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పూర్వికులు గతంలో ఆరోగ్యకరమైన రాగిసంకటి, జొన్న సంకటి తదితర ఆహారాన్ని తీసుకునేవారని ఆరోగ్యంగా ఉండే వారిని అన్నారు. ప్రస్తుతం మనలో ఆహార అలవాట్లు మారాయని, కష్టపడడం కూడా తగ్గిపోయిందని, అందువల్ల రోగాలు కూడా పెరిగిపోవడం జరుగుతోందని అన్నారు. మనమందరం మంచి లైఫ్ స్టైల్ ను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఏ రోగాలు రాకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలన్న మెడికల్ క్యాంపు ల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. మెడికల్ క్యాంపు లందు ప్రివెన్షన్ ఫోకస్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య చిత్తూరు జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చూడ చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ మహిళలందరి ఆరోగ్యం కోసం ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లచే దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేస్తారన్నారు. ఆ దిశగా క్షేత్రస్థాయి సిబ్బంది ముందస్తుగానే అవగాహన కల్పించాలన్నారు. కార్పొరేషన్ చైర్ పర్సన్ కుమారి ఆముద మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో DMHO డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం తేదీ. 17.9.2025 నుండి తేదీ. 2.10.2025 వరకు రెండు వారాలపాటు వివిధ ప్రాంతాలలో జరుగుతుంది. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు: 1) మహిళాల ఆరోగ్యంపై అవగాహన పెంచడం. (2) మహిళలకు సమయానుకూల వైద్యసేవలు అందించడం. (3) పోషకాహారాన్ని



ప్రోత్సహించడం. (4) కుటుంబాలను స్వశక్తి చేయడం. ఈ కార్యక్రమంలో క్రింది 16 రకాల ఆరోగ్య సేవలు అందించబడ్డాయి 1) గర్భిణీ స్త్రీల మరియు బాలింతల తనిఖీలు 2) వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ 3) పోషకాహార ప్రోత్సాహ కార్యక్రమం 4) రక్తహీనత మరియు సికెల్ సెల్ స్క్రీనింగ్ 5) ఎన్.సి.డి. స్క్రీనింగ్ గుండె సంబంధిత, రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధుల గుర్తింపు 6) కేన్సర్4.0 స్క్రీనింగ్ 7) మెంటల్ హెల్త్ సర్వీసెస్, (ఋతుక్రమం మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు) 8) క్షయవ్యాధి గుర్తింపు 9) కంటి, దంత, ఇ.ఎన్.టి. పరీక్షలు 10) ఆరోగ్య శ్రీ అవగాహన కార్యక్రమాలు. 70సం"లు పైబడిన వారికి పీఎం జేఏవై కార్డు ఇవ్వటం. 11) అవయవ, రక్తదాన అవగాహన శిబిరాలు. 12) సరైన సమయంలో సరైన పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాలు 13) ఆయుష్, యోగా పై అవగాహన శిబిరం 14) కౌమార బాలికల ఆరోగ్య పరీరక్షణ అవగాహన కార్యక్రమం. 15)అభ ఐడి అందరికీ రిజిస్టర్ చేయటం. తద్వారా చికిత్స సులభంగా చేసుకోవచ్చు. 16) ఒక ఆడబిడ్డ ఇద్దరూ ఆడబిడ్డలు ఉన్నవారికి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద 6000/- రూ"లు పారిపోషకం ఇవ్వడం అని వివరించారు.

# శ్రీవారి సర్వభూపాల వాహన సేవలో పాల్గొన్న

## తుడా చైర్మన్, బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుమల సెప్టెంబర్ 27 (ఎల్లో సింగం)
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై శ్రీ బకాసుర వధ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. ఈ వాహన సేవలో తుడా చైర్మన్, టీటీడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# నగరంలో బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ

## ఉచిత దంత, కంటి పరీక్షలు





విజయవాడ, (ఎల్లో సింగం)
విజయవాడలో వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక సేవలో ముందుడే బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమిలో ఈరోజు హెల్త్ అండ్ సెఫ్టీ శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగానే బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీలో పెయింటింగ్ మరియు ప్లంబింగ్ కాంట్రాక్టర్స్ కొరకు మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత దంత మరియు కంటి పరీక్షలు చేయించడం జరిగింది. తద్వారా పెయింటింగ్ మరియు ప్లంబింగ్ కాంట్రాక్టర్స్ పాల్గొనీ వారి ఆనందాన్ని వ్యక్త పరచి, బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని, దీని వల్ల పెయింటింగ్ మరియు ప్లంబింగ్ కాంట్రాక్టర్స్ కు ఉపయోగకరంగా ఉందని బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ వారికి తెలియ చేయడం జరిగింది. భారీ సంఖ్యలో ప్రజలు బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ ఏర్పాటు చేసిన ఉచిత దంత మరియు కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లలితాదేవి రూపంలో అమ్మవారి ప్రత్యేక పూజ



తిరుపతి రూరల్ సెప్టెంబర్ 27(ఎల్లో సింగం )
తిరుపతి రూరల్ మండలం తిరుమల పల్లి పంచాయతీ నందు గల లక్ష్మీ చెరువు గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆరవ రోజు లలితాదేవి రూపంలో అమ్మవారు దర్శనమి స్తున్నారు. చక్కటి అలంకారం సుందరమైన ప్రేమతో దేదీప్యమానంగా లలితాదేవి రూపంలో అమ్మవారు కనువిందు చేస్తున్నారు. పూజలో భాగంగా వివిధ రకాల ప్రసాదాలు వితరణ జరుగుతుంది, ప్రసాదాలలో ముఖ్యంగా పులిహెూర,దద్దోజనం,కేసరి మరియు వివిధ రకాల పండ్లు సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి వారు లలిత,హర్షిత, భవానీ, ప్రియదర్శిని యామిని మరియు సంపూర్ణమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, SPSNAప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ , డి ఐ ఓ డాక్టర్ హనుమంతరావు, ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎస్ పిడి శ్రీమతి వెంకటేశ్వరీ,మాజీ ఎమ్మెల్యే మనోహర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొరబాబ, మొదలియార్ కుల చైర్మన్ త్యాగరాజన్,తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సుకు తృటిలోతప్పిన ప్రమాదం



సీతంపేట, సెప్టెంబర్ 27(ఎల్లో సింగం)
పాలకొండ ఆర్టిసి డిపో చెందిన బస్సుకు తృటిలోప్రమాదం తప్పింది. శనివారం అంటి కొండ నుంచి సీతంపేట వైపు వస్తున్న బస్సు గుమగ సమీపంలో మలుపు దగ్గర బ్రేకులు ఫెయిల్ కావడంతోప్రమాదం జరిగింది డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదంజరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
- అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి.
- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.జిల్లా పోలీస్ శాఖ తరపున



24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మోకుదెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కందుల ఆనంద్ గౌడ్ నియామకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం జిల్లా కేంద్రంలోని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రానికి చెందిన కందుల ఆనంద్ గౌడ్ ని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి బండి నాగేశ్వరావు గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఐ ఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు, తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంది రాజు గౌడ్, మోకుదెబ్బ జిల్లా నాయకులు గుణగంటి రామారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గొదామును తనిఖీ చేసిన కలెక్టర్ ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎం గొదామును గుర్తింపు పొందిన రాజకీ య పక్షాల ప్రతినిధులు, ఎన్నికల విభా గం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఈవీఎం గొదాము భద్రతకు చేపడుతున్న చర్యల ను కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ద్వారా భద్రత ఏర్పాట్లను పరిశీలించా రు. ఈవీఎం గొదాముల వద్ద పటిష్టమై న భద్రత ఏర్పాట్లు ఉండాలని, ఈవీఎం లు, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్య లు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గొదా మును పరిశీలించి నివేదిక పంపిస్తున్న ట్లు రాజకీయ పక్షాల ప్రతినిధులకు తెలి పారు. అదేవిధంగా ప్రతి మూడు మాసా లకు (త్రైమాసిక) ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గొదామును పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈవీఎం గోడౌన్ వద్ద లాగ్ బుక్ లను పరిశీలించి, లాగ్ బుక్ లో అందరికీ అర్థమయ్యేలా వివరాలు నమోదు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను, భద్రతా సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా





రెవెన్యూ అధికారి కె.హేమలత, తహశీల్దార్ కె.సురేష్, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల విడిభాగాలపై విద్యార్థులకు అవగాహన....




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల రామభద్రపురం మండలంలోని పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తర గతి చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవులలో పది రోజులు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంకు తీసుకు వెళ్లడం జరుగుతుం దని ప్రధానోపాధ్యాయులు వి. గోపాల్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో బాగంగా రామభద్ర పురం లోని జానీ బైక్ మెకానిక్ షాప్, జనతా గ్యారేజ్, మరియు వరుణ్, బజా జ్ షోరూంలకు విద్యార్థులను ఒకేషన ల్ ఆటోమోటివ్ శిక్షకురాలు బి ప్రమీల కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సే ల్స్ అండ్ సర్వీస్, విడిభాగాలు, ఇంజ న్ పనితీరుపై విద్యార్థులకు అవగాహ న కల్పించారు.

# ఐటిడీఏ పరిధిలో గిరిజన వై టి సి లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు

## పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ వారికి గిరిజన సంఘాల నాయకులు నమస్కరించి వ్రాసుకున్న విన్నపములు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

గిరిజన వై టి సి లో గర్భిణీలు కోసం పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ జీతాలు విడుదల చేస్తారని మేము గిరిజన సంఘాలుగా డిమాండ్ చేస్తున్నా గుమ్మ లక్ష్యం పురం సాలూరు వైటీసీలో గిరిజన గర్భిణీలు కోసం ఏడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు కానీ వాళ్లకి అరకో కొరకు జీతాలు ఇచ్చి ఇప్పటివరకు పని చేయించుకున్నారు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మీరు ఇక నుండి గిరిజన గర్భిణీ కోసం సేవలు చేయవలసిన అవసరము లేదని తెలియజేసియున్నారు మేము మా గిరిజన గర్భిణీలు కోసం ఏడు సంవత్సరాల నుండి ఎటువంటి ప్రతిఫలము ఆశించకుండా మా జీతాలు ఎప్పుడు వేసిన మేము ఉన్నామంటూ మా గిరిజనులకు సేవ చేసుకుంటామంటూ ఇప్పటి వరకు పని చేసి ఉన్నారు కానీ ఈ గిరిజన వైటీసీలో గర్భిణీలు కోసము మా ప్రాణాలు లెక్కచేయకుండా కరోనాతో పోరాటం చేసి గిరిజనుల కోసం గిరిజన గర్భిణీల కోసం సేవలు అందించినందుకు ఇదే మాకు ప్రతిఫలం అని గిరిజన సంఘాలుగా మేము ప్రతిఘటిస్తున్నాము

గిరిజన గర్భిణీలు కోసము గిరిజన సంఘాలు అభిప్రాయాలు సలహాలు సూచనలు తీసుకున్నారు గత పిఓ డాక్టర్ లక్ష్మీ షా ఆచరణలోనికి తెచ్చి ఒక గుర్తింపు వచ్చి నేషనల్ హెల్త్ మిషన్ వారు పరిశీలన చేసి నేషనల్ అవార్డు కూడా ప్రకటించిందని, ఈ సందర్భంగా తెలియజేసుకున్నారు. అలాగే అంబేద్కర్ పిఒ కూడా పూర్తిగా పరిశీలన చేసి గిరిజన గర్భిణీలకు సేవలు అందించాలని నియమించడం జరిగిందని తెలియజేసుకున్నారు .2018 నుండి 2025 వరకు ఇప్పటివరకు సేవలు కొనసాగిస్తున్నారు ఇప్పుడు సడన్ గా మేము మా కుటుంబాలు పిల్లలు రోడ్లు పడే పరిస్థితులు ఏర్పడుతుంటాయి.వాళ్లకి అర్థం కాని పరిస్థితి మా గిరిజనుల సంస్థ అయిన ప్రాజెక్ట్ ఆఫీసర్ వారు దృష్టి పెట్టి వాళ్లకి ఉద్యోగ భద్రత కల్పించి గిరిజన వై టి సి గర్భిణీ గృహ వసతి లో యధావిదంగా కొనసాగే విధంగా ఆలోచన చేయాలని కావున శ్రీయుత పార్వతీపురం





మన్నెం జిల్లా కలెక్టర్ వారికి పలువురు గిరిజన సంఘాలుగా మేము కోరుతున్నము.ఈ కార్యక్రమంలో ఇంటికుప్పల రామకృష్ణారావు ట్రైబల్ రైట్స్ ఫోరం ( %=భీ% )జిల్లా అధ్యక్షులు, ఆరిక చంద్రశేఖర్ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు, పల్ల సురేష్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, దుక్క సీతారాం గిరిజన సంక్షేమ శ్రామిక సంఘం, రొబ్బా లోవరాజు ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, పాలక రంజిత్ గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి,బి. వి. రమణ, సంగం,గుమ్మలక్ష్మిపురం ,సాలూరు గిరిజన గర్భిణీలు వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

## హరిత భద్రాద్రిలో మేము భాగస్వాములము కావడం గర్వంగా ఉంది

- రామకృష్ణ భద్రాచలం పట్టణ యస్. ఐ.,
- తిరుపతి రావు ట్రాఫిక్ యస్. ఐ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



గతపద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షిస్తూ ఈరోజు ఎక్కడ చూసినా గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలే వృక్షాలుగా కనిపిస్తూ, హరిత భద్రాద్రిగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రి వారికే దక్కుతుందని, అటువంటి గ్రీన్ భద్రాద్రి వారితో కలిసి మొక్కలు నాటటం గర్వంగా ఉందని, గ్రీన్ భద్రాద్రి వారు ముందు మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ యస్. ఐ. రామకృష్ణ , ట్రాఫిక్ యస్. ఐ. తిరుపతి రావు తెలియజేసారు ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, తిప్పన సిద్దులు మాస్టార్, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్, బిర్రు సుధాకర్,చందు, నవీన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన, వినోద యాత్రలు శ్రమించి అలసిన వారికి ఉపశమనం కలిగిస్తుంది

- పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రానికి అవసరం
- పర్యాటక రంగంతో పాటు సాంస్కృతిక కళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
- మన ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్నాయి
- చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ప్రపంచ పర్యాటకదినోత్సవంలో భాగంగా గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2 కె రన్ జెండా ఊపి ప్రారంభించిన చిత్తూరు ఎంపి

చిత్తూరు, సెప్టెంబర్ 27(ఎల్లో సింగం)

ప్రజలు, విద్యార్థులు తమ దయనందిన జీవితంలో ప్రతి రోజూ శ్రమించి అలసిపోతారని, వీరిలో విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం నింపుతాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2కె మారథాన్ రన్ ను చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మెసానికల్ గ్రౌండ్స్ లో విద్యార్థులతో నిర్వహించిన సభలో ఎంపి ప్రసంగించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుల్లో, పెద్ద వారు వృత్తి, వ్యాపారం పరంగా తీరిక లేని జీవనం గడుపుతూ అలసిపోయి, విసుగెత్తిపోతుంటారని, వీరికి విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం అందిస్తుందని తెలిపారు. టూరిజం అభివృద్ధి జరిగితే స్థానికంగా ఉపాధి కలుగుతుందని, ప్రజలకు, రాష్ట్రానికి ఆదాయం చేకూరుతుందన్నారు. ప్రపంచంలో స్విట్జర్లాండ్, న్యూజీలాండ్ లాంటి దేశాలతో పాటు మన దేశంలో కాశ్మీర్, కేరళ, గోవా లాంటి రాష్ట్రాలు కూడా పర్యాటక రంగం ద్వారా అధిక శాతం ఆదాయం పొందుతున్నదన్నారు. యాత్రలు చేయడం ద్వారా విద్యార్థులకు తరగతి గదులలో చదువుకున్న పాఠాలతో పాటు మరింత జ్ఞానం పొందవచ్చున్నారు. పర్యాటక శాఖ ద్వారా మన చారిత్రాత్మక కట్టడాలు, ఆలయాలు, తదితరాల గుర్తింపు, పరిరక్షణ, అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక కళల అభివృద్ధి పరిరక్షణలో భాగంగా సెప్టెంబర్ 27న పర్యాటక దినోత్సవంతో పాటు సాంస్కృతిక దినోత్సవంగా గుర్తించిందన్నారు. పండుగలు, ప్రవర్తన సంస్కృతిలో భాగమని, మన ప్రవర్తనను బట్టి సంస్కృతిని అంచనా వేస్తారన్నారు. భారతదేశ సాంస్కృతిక కళలైన భరత నాట్యం, కూచిపూడి, కథకళి లాంటి కళల అభవృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్తాయి..కళాఖండాలకు, చారిత్రాత్మక నిర్మాణాలకు, ప్రకృతి రమణీయతకు కళాఖండాలకు, చారిత్రాత్మక నిర్మాణాలకు,




ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు భారతదేశం అని పేర్కొన్నారు జిల్లా టూరిజం అధికారి నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో పర్యాటక ప్రదేశాల గుర్తింపు, పరిరక్షణ, చారిత్రక కట్టడాల పరిరక్షణ కొరకు ప్రపంచ పర్యాటక సంస్థ సెప్టెంబర్ 27 ను ప్రపంచ పర్యాటక దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ చుట్టు పక్కల ప్రదేశాలలో ప్రముఖ ప్రదేశాలు, ఆలయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి అభివృద్ధికి తోడ్పడవచ్చున్నారు. పరిశ్రమలతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి జరిగితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం 2కె రన్, ఎస్సే రైటింగ్, వక్తృత్వ పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్ అథారిటీ అధికారి బాలాజీ, సమగ్ర శిక్షా ఏపిసి వెంకటరమణా రెడ్డి, ఎస్టేట్ ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, చిత్తూరు పట్టణ సి ఐ మహేశ్వర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణపై చేసిన దర్యాప్తు నివేదికను ఇవ్వండి

### ఏపి రైతు సంఘం డిమాండ్

### కలక్టరుకు వినతిపత్రం ఇచ్చిన నాయకులు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి

:దేవునిబంధ, కామయబంధ, వరహాలుగెడ్డ, నెల్లిచెరువుల ఆక్రమణలపై ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తుల నివేదికను పత్రికల మూలంగా విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పార్వతీపురం మన్యం జిల్లా కలక్టరు ఎన్. ప్రభాకర్ రెడ్డికు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, రెడ్డి.లక్ష్మీనాయుడు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ ప్రజలకు నీటి వనరులుగా నిలిచిన చెరువులు కబ్జాకు గురయ్యాయని, ప్రభుత్వం చొరవతో వాటికి రెడ్ మార్కులు కూడా వేసి ఉన్నారని అయినా చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని ఆవేదన చెందుతూ గత మే నెల ఇరవై ఒకటిన తేదీన కలక్టర్ ఎ.శ్యాంప్రసాదుకు పిర్యాదు చేయడం జరిగిందని, ఆ ఫిర్యాదులో చెరువుల ఆక్రమణపై దర్యాప్తు చేసి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన చెరువుల భూములను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని విన్నవించడం జరిగిందని తెలిపారు. అనంతరం కబ్జాలకు గురైన చెరువులపై డిఆర్ఓ కే.హేమలత సమక్షంలో దర్యాప్తు జరిగినట్టు, 24 మంది కబ్జాదారులకు ప్రభుత్వం నోటీసులు అందించినట్టు లేఖ రూపంలో ఏపీ రైతు సంఘానికి తెలిపారని అన్నారు. లేక పరిశీలన అనంతరం,



ప్రభుత్వ లేఖలో కబ్జాదారులపై ఎటువంటి దర్యాప్తు చర్యలు లేవని, కనీసం ఎటువంటి నివేదిక కూడా పొందుపరచకపోవడం అన్యాయమని మండిపడ్డారు. కబ్జాదారులు ఎంతో స్వేచ్ఛగా, రాజకీయ, అధికారుల అండదండలతో చలామణి అవుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కావున, ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో స్పందించి పట్టణంలో కబ్జాలకు గురైన చెరువుల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, వాటి భూములను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రులలో మేషన్ కాలనీ అమ్మవారి గుడిలో ఘన అన్నదాన ఉత్సవం





భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఏలో సింగం

దసరా శరన్నవరాత్రులలో భాగంగా కొత్తగూడెం మేషన్ కాలనీలోని అమ్మవారి గుడిలో శనివారం భక్తిపూర్వకంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం ప్రత్యేక పూజలు, ఆలయ అలంకరణలు, భక్తి గీతాలతో భక్తుల ఉత్సాహం అపారంగా కనిపించింది.పూజా కార్యక్రమాల తర్వాత, వందలాది మంది భక్తులకు మహాప్రసాదంగా అన్నదానం అందజేయడం జరిగింది. స్థానికులు, దాతలు మరియు ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి, అమ్మవారి కృపతో ప్రతి ఇంటికి శాంతి, సుఖశాంతులు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.అలాగే ఆలయ ప్రాంగణాన్ని పూలతో అలంకరించి, భక్తుల నినాదాలు, సంగీతం, ఉత్సవ వాతావరణం నెలకొన్నది. ఈ ఘనమైన అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తి చైతన్యం పెంపొందించడమే కాక, స్థానిక సామాజిక సంబంధాలు, సామరస్యాన్ని బలపరిచింది."మా ఆశయం భక్తులకు సౌకర్యాన్ని కల్పించడం, ఈ కార్యక్రమం అందరి సహకారంతో విజయం సాధించింది," స్థానికులు, దాతలు మరియు ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి, అమ్మవారి కృపతో ప్రతి ఇంటికి శాంతి, సుఖశాంతులు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ ఘనమైన అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తి చైతన్యం పెంపొందించడమే కాక, స్థానిక సామాజిక సంబంధాలు, సామరస్యాన్ని బలపరిచింది."మా ఆశయం భక్తులకు సౌకర్యాన్ని కల్పించడం, అమ్మవారి కృపను ప్రతి ఇంటికి తీసుకురావడం. ఈ కార్యక్రమం అందరి సహకారంతో విజయం సాధించింది,"అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గుడికి సహకరించిన వారినీ సత్కారం చేశారు.

## పిల్లల్లో ఆరోగ్య, ఎదుగుదల సమస్యలు సకాలంలో గుర్తించాలి

### ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

చిన్నారుల్లో ఆరోగ్యపరమైన మరియు ఎదుగుదల సమస్యలు సకాలంలో గుర్తించి చికిత్స అందించాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. మండలంలో గంగాపురం,కోరి,ఎమ్ఆర్ నగరం గ్రామాల్లో శనివారం సందర్శించారు. వైద్య సిబందితో కలిసి అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆర్.బి.ఎస్.కె లో బాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న పిల్లల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీసి పిల్లల్లో ఆరోగ్యపరమైన సమస్యలను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. ఆన్లైన్ నమోదు తీరు పరిశీలించారు. పిల్లల ఎదుగుదల వివరాల రికార్డులు అంగన్వాడీ కేంద్రంలో పరిశీలించి,పిల్లల బరువు,ఎత్తు నివేదికలు ప్రతీ నెలా నమోదు అవుతున్న తీరు తనిఖీ చేశారు.అక్కడ పరికరాలతో పిల్లల బరువు,ఎత్తు గుర్తించి రికార్డులో గణాంకాలతో గమనించారు.నివేదికలు ఖచ్చితంగా గుర్తించాలని,పోషకాహార లోపం గుర్తించిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ నివేదికలు ఖచ్చితంగా గుర్తించాలని,పోషకాహార లోపం గుర్తించిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ సమావేశపరిచి ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో నిర్ధారణ పరీక్షలు,మందుల



లభ్యతపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గంగాపురంలో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ చిన్నారుల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలని,4డిలు అయిన ఎదుగుదలలో ఆలస్యం, వైకల్యాలు, వ్యాధులు, పుట్టుకతో సంక్రమించే లోపాలు గుర్తిస్తే జిల్లా కేంద్రంలో ఉండే బాలల సత్వర చికిత్సా కేంద్రంలో(డిఈఐసి)చేర్చాలని,ఇందుకు ఆర్.బి.ఎస్.కె వాహనాన్ని సద్వినియోగం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది భారతి,దుర్గమ్మ,దమయంతి,అంగన్వాడీ సిబ్బంది శ్రీదేవి,రవణమ్మ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in